teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 6 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 5 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఈనెల 8న చేప ప్రసాదం పంపిణీ

చేప ప్రసాదం పంపిణీ కి అన్ని ఏర్పాట్లు

అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్




03




## రెండు దశల్లో దేశవ్యాప్తంగా

# కులగణన

భారతదేశ ప్రజాస్వామ్యంలో కులగణన అనేది ఒక సున్నితమైన, సమాజానికి ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశం. దేశంలోని ప్రజల సామాజిక నిర్మాణాన్ని సమర్ధవంతంగా అర్థం చేసుకోవడానికి ఇది ఎంతో కీలకంగా మారుతుంది. ఇప్పుడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కులగణనపై ఓ కీలక నిర్ణయం తీసుకోవడం విశేషం. కాగా ఈ నిర్ణయం దేశ రాజకీయ, సామాజిక రంగాలలో చర్చనీయాంశంగా మారింది. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టే ఈ రెండు దశల కులగణన ఒక విశిష్ట పరిణామంగా భావించబడుతోంది.

### కులగణనపై ఎన్డీఏ ప్రభుత్వం కీలక నిర్ణయం

**అక్టోబర్ 1 నుండి తొలి దశ కులగణన.. 2027 మార్చి 1వ నుండి రెండో దశ**



తెలంగాణ బ్యూరో, జూన్ 04 (తీన్మార్ న్యూస్): కులగణనపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు దశల్లో దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని నిర్ణయించింది. 2026 అక్టోబర్ 1వ తేదీ నుంచి తొలి దశ కులగణన 2027 మార్చి 1వ తేదీ నుంచి రెండో దశ కులగణన చేయనున్నారు. తొలి దశల్లో ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, లడఖ్, హిమాచల్

మిగతా 2 లో

## రేవంత్ రెడ్డి పాలనంతా

# ఆగమాగం

కోడెలకు గడ్డి లేదు..
ఎర్రగడ్డ రోగులకు
అన్నం లేదు
ఇది మాటల
ప్రభుత్వమే తప్ప
చేతల్లేవ్

మెదక్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రానికి అరిష్టం జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం, ఎర్రగడ్డ మానసిక వైద్యాలయంలో రోగులకు అన్నం పెట్టలేని దుస్థితి నెలకొందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించే ప్రయత్నమే

మిగతా 2 లో





## మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదు

కేసీఆర్ ఏం తప్పు చేశారని ఆయనకు నోటీసులు ఇచ్చారు


కేవలం కుట్రపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది

ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

02

## వచ్చే నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

ఆగస్టు 12న ముగియనున్న సమావేశాలు



.. వివరాలు 2లో

## ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్...

జూన్ 2న ఘటనపై హెల్త్ మినిస్టర్ సీరియస్

ఆస్పత్రి సూపరిం టెండెంట్ పై ఆగ్రహం

డైట్ కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ రద్దు



## పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన

2025-26 విద్యా సం.కి ప్రారంభమైన ముద్రణ, పంపిణీ
జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం




తెలంగాణ బ్యూరో, జూన్ 04 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, 2025 జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ

మిగతా 2 లో

## డ్రైనేజ్ సిస్టమ్ సరిగాలేక నాలాలు పొంగిపొర్లుతున్నాయ్

భారీ వర్షాలతో హైదరాబాద్ అతలాకుతలం

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



.. వివరాలు 2లో

## అంగన్వాడి కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ

వారంలో ఒకటి రెండు సార్లు వడ్డించేలా మెనూలో మార్పు

చిన్నారుల్లో పోషకాహార లోపంపై జాగ్రత్తలు తీసుకోవాలి

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న విద్యను, ఆరోగ్య భద్రతను మెరుగుపరుచుకునే

మిగతా 2 లో





## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

క్షతగాత్రులకు రూ.50 వేలు ప్రకటన

.. వివరాలు 2లో

## ఆర్‌సిబి విజయోత్సవాలలో తొక్కిసలాటల



**11 మంది మృతి.. 33 మందికి గాయాలు**

**ప్రకటించిన ముఖ్యమంత్రి మెజిస్టీరియల్ విచారణ**

న్యూ ఢిల్లీ, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, ఆరేళ్ల బాలికతో సహా 33 మంది గాయపడ్డారు. ఐపీఎల్ 2025 ఛాంపియన్‌షిప్‌లో రాయల్ ఛాలెంజర్స్

మిగతా 2 లో




## టీజీ టెట్ పరీక్షల షెడ్యూల్ రిలీజ్

ఈ నెల 18 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు

మొత్తం 9 రోజుల్లో 16 సెషన్స్ లో పరీక్షల నిర్వహణ

పాఠశాల విద్యాశాఖ వెల్లడి



.. వివరాలు 2లో

# రెండు దశల్లో దేశవ్యాప్తంగా కులగణనకు

మొదటి పేజీ తరువాయి

ప్రదేశ్‌లో కులగణన చేయబోతున్నారు. మరోవైపు కులగణనపై కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కులగణన పేరుతో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సర్వే చేయించారని, ఆ సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్రం పేర్కొంది. దేశవ్యాప్తంగా పారదర్శకంగా కులగణన చేయాలన్నదే మోడీ ప్రభుత్వ సంకల్పమని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. వచ్చే జనాభా లెక్కల్లోనే దీనిని చేర్చుతామని కేంద్రం ప్రకటించారు.

**కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రెండు దశల కులగణన:**

1. మొదటి దశ: ప్రారంభం 2026 అక్టోబర్ 1వ తేదీ నుండి

మొదటి దశలో ప్రదేశాలు:

ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్

ఈ రాష్ట్రాల్లో మౌలికంగా, ప్రయోగాత్మకంగా కులగణన ప్రారంభమవుతుంది.

2. రెండో దశ:

ప్రారంభం 2027 మార్చి 1వ తేదీ నుండి ఇది దేశవ్యాప్తంగా కులగణనకు వర్తిస్తుంది.

ఆధునిక జనాభా లెక్కల్లో భాగంగా సామాజిక న్యాయం, సంక్షేమ కార్యక్రమాలకు మార్గదర్శకంగా కులగణన చేయాలని కేంద్రం భావిస్తోంది. గతంలో కొన్ని రాష్ట్రాలు (ముఖ్యంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు) స్వయంగా కులగణనలు చేపట్టినప్పటికీ వాటిలో పారదర్శకత లేదని కేంద్రం విమర్శించింది. దేశవ్యాప్తంగా ఏకరూపంగా, పారదర్శకంగా ఈ గణనను నిర్వహించడమే మోడీ ప్రభుత్వ లక్ష్యంగా కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.



**కుల గణన ముఖ్యమైన అంశాలు**

ఈ కులగణన 2026 జనాభా లెక్కల్లో భాగంగా నమోదు చేయబడుతుంది.

కులగణన ద్వారా సామాజిక వర్గాల వాస్తవ సంఖ్యలు తెలుసుకునే అవకాశం




విధివిధానాల రూపకల్పనలో శాస్త్రీయ ఆధారాలు

అనుబంధ సంక్షేమ పథకాలకు దిశానిర్దేశం

**సామాజిక, రాజకీయ ప్రాధాన్యం:**

ఓబీసీ వర్గాల జనాభా సమాచారం నిక్షిప్తంగా లేని నేపథ్యంలో ఈ గణన కీలకం.

రాజకీయపరంగా చూస్తే, ఇది వచ్చే ఎన్నికల్లో ఓటర్ల సమీకరణలను ప్రభావితం చేసే అంశంగా మారే అవకాశం ఉంది.

ప్రతిపక్షాల నుంచి దీన్ని స్వాగతించడంతో పాటు, మరింత పారదర్శకంగా చేయాలని డిమాండ్లు వచ్చే అవకాశం ఉంది.

కాగా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం దేశ రాజకీయ, సామాజిక రంగాలలో చర్చనీయాంశంగా మారింది. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టే ఈ రెండు దశల కులగణన ఒక విశిష్ట పరిణామంగా భావించబడుతోంది. ఇది దేశంలో సామాజిక సమానతకు మరింత బలాన్నిస్తుంది అనే నమ్మకం ప్రభుత్వం వ్యక్తం చేస్తున్నది.



# రేవంత్ రెడ్డి పాలనంతా ఆగమాగం

మొదటి పేజీ తరువాయి

తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని కూడా చేయడం లేదని ఫైర్‌అయ్యారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో హరీశ్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అబద్ధాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాడు. దేవుళ్ల మీద ఓట్లు వేసి మరీ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి ప్రజల్ని మోసం చేశారు. ఎములాడ రాజన్న గుడిలో రోజూ కోడెలు చనిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదు. మానసిక పరిస్థితి బాగాలేక దవాఖానాలో చేరిన వారికి సరైన భోజనం పెట్టలేని పరిస్థితిలో ఉన్నరు. వడ్ల కుప్పల మీద రైతుల ఊపిరి ఆగిపోతుంటే, ఈ ప్రభుత్వం అందాల పోటీలపై శ్రద్ధ పెట్టింది. 40 వేల కోట్ల రుణమాఫీ ఇప్పటివరకు చేయలేదు. పంటలు కోతకొచ్చి అమ్ముకున్నా ఇప్పటివరకు రైతులకు యాసంగి రైతుబంధు రాలేదు. కొత్త రేషన్ కార్డులు ఇస్తానని చెప్పి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదు. ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు. కాంగ్రెస్‌పాలనంతా ఆగమాగం. ఇది మాటల ప్రభుత్వమే తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ నాయకులు సొంత ఆదాయం మీద దృష్టి పెడుతున్నారు తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలి. రైతులకు బాకీ పడ్డ మూడు పంటల 18 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలి అని డిమాండ్‌చేశారు.

# వచ్చే నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు




న్యూ ఢిల్లీ, జూన్ 04 (తీన్మార్ న్యూస్): వచ్చే నెల 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాల షెడ్యూల్‌ను ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ గురించి చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసిన నేపథ్యంలో ఇది జరిగింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఈ సమావేశాలు ఆగస్టు 12న ముగుస్తాయని అన్నారు. 25 మంది భారతీయులు మరియు ఒక నేపాలీ పౌరుడు మరణించిన పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇది మొదటి పార్లమెంటు సమావేశం అవుతుంది. ప్రతీకార చర్యలో, భారత సాయుధ దళాలు పాకిస్తాన్ మరియు పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరైన రెండు అఖిలపక్ష సమావేశాలను కూడా నిర్వహించింది.

# డ్రైనేజ్ సిస్టమ్ సరిగాలేక నాలాలు పొంగిపొర్లుతున్నాయ్



హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందినా అభివృద్ధిలో మాత్రం చాలా వ్యత్యాసాలు ఉన్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షాలు వచ్చిన సందర్భంగా నగరంలో అతలాకుతలం అవుతోందని కామెంట్ చేశారు. డ్రైనేజ్ సిస్టమ్ సరిగా లేక నాలాలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయని, దీంతో నిరుపేదలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో 100 శాతం మురుగునీటిని శుద్ధి చేయాలనే లక్ష్యంతో ఎస్టీపీ లను ఏర్పాటు చేసినా అవి సక్రమంగా పని చేయడం లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగర శివార్లలో నిరుపేదల కోసం డబుల్ బెడ్‌రూంలను నిర్మించారని అక్కడ మాత్రం మౌలిక వసతులు కల్పించలేదని, వెంటనే ఆ పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎక్కడికైనా ఎందాకైనా వెళ్తానని ఈటల రాజేందర్ అన్నారు.

# టీజీ టెట్ పరీక్షల షెడ్యూల్ రిలీజ్




హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) పరీక్షల షెడ్యూల్ రిలీజ్ అయింది. ఈ నెల 18 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. మొత్తం 9 రోజుల్లో 16 సెషన్స్ లో ఈ పరీక్షలు జరుగుతాయని ప్రతి రోజు రెండు సెషన్స్ లో పరీక్షలు నిర్వహించనున్నట్లు బుధవారం ప్రకటన విడుదల చేసింది. మెదటి సెషన్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు నిర్వహిచబోతున్నట్లు పేర్కొంది. జూన్ 18, 19, 24 తేదీల్లో పేపర్ -2 మ్యాథ్స్ అండ్ సైన్స్ పరీక్షలు, జూన్ 20 నుంచి 23 వరకు, 24 నుంచి 27 వరకు పేపర్ -1 పరీక్షలు జరగనున్నాయి. జూన్ 28 నుంచి 30వ తేదీ వరకు పేపర్ -2(సోషల్ స్టడీస్) ఎగ్జామ్ జరగనుంది. 30 వ తేదీన ఒకే రోజు సెషన్ లో పేపర్ -2 మ్యాథ్స్, సైన్స్ ఎగ్జామ్ కూడా నిర్వహించనున్నారు. ఇక ఈ ఎగ్జామ్స్ కు సంబంధించిన హాల్ టికెట్లు జూన్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. పూర్తి వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించింది.

# ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్..

హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజన్ ఘటనపై హెల్త్ మినిస్టర్ సీరియస్ అయ్యారు. బుధవారం ఉదయం ఆస్పత్రిని సందర్శించిన మంత్రి ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 2న ఏర్పాటు చేసిన స్పెషల్ ఫుడ్ వల్లే అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. డైట్ కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ రద్దు చేశారు. అనంతరం ఘటన గురించి మాట్లాడిన మంత్రి జూన్ 2 అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫుడ్ ద్వారానే అస్వస్థతకు రోగులు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించాం. డైట్లో స్వీట్ ఏర్పాటు చేయడం వల్లనే ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నాం. ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చిన అనంతరం అస్వస్థతకు గల కారణాలను పూర్తిస్థాయిలో వివరాలు తెలియజేస్తాం. ఫుడ్ పాయిజన్ కారణంగా మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురయ్యారు. వీళ్లలో 74 మంది రోగులు ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారు. 18 మంది రోగుల ఆరోగ్య పరిస్థితి బాగా లేకుంటే ఉస్మానియా ఆస్పత్రికి తరలించాం.అక్కడ వాళ్ల ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉంది. రోగులు అస్వస్థతకు గురైన సమయంలోనే కరణ్ అనే వ్యక్తి చనిపోయాడు. కరణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం, ల్యాబ్ రిపోర్ట్స్ ఆధారంగా వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం. మానసిక వైద్యశాలలో అస్వస్థత గురైన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీని వేసి పరిస్థితిని పర్యవేక్షిస్తుంది. దేశంలో కరోనా కేసులు నమోదు అవుతున్న వేళ రాష్ట్రంలో అన్ని ఆసుపత్రిలో కరోనాకు సంబంధించిన కిట్లను సంబంధించిన అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఏ స్థాయి ఉద్యోగులైన చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించబోమని హెచ్చరించారు మంత్రి దామోదర రాజనర్సింహా.

# పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. 2025 జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని 2024-25 సంవత్సరానికి వినియోగించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100% పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

# ఆర్‌సిబి విజయోత్సవాలలో తొక్కిసలాటల

మొదటి పేజీ తరువాయి



బెంగళూరు విజయోత్సవాన్ని జరుపుకోవడానికి ఆర్‌సిబి అభిమానులు వేలాదిగా గుమిగూడారు. నగరంలోని వైదేహి ఆసుపత్రిలో నలుగురు, బౌరింగ్ ఆసుపత్రిలో ఆరుగురు మరణించారు. ఊపిరాడక మృతి చెందారు. విజయోత్సవాన్ని జరుపుకోవడానికి ఆర్‌సిబి జట్టు వచ్చే స్టేడియం గేటు వద్ద తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది. బెంగళూరులో జరిగిన ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల తన ఆలోచనలు ఉన్నాయని మోడీ తన సందేశంలో పేర్కొన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ప్రార్థించారు. తొక్కిసలాటలో తమ సభ్యుడిని కోల్పోయిన కుటుంబానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పది లక్షల రూపాయల పరిహారం ప్రకటించారు. ఆసుపత్రిలో చేరిన 33 మంది గాయపడిన వారి ఖర్చులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన అన్నారు. ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణను కూడా ఆయన ప్రకటించారు. విజయంలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన ట్రోఫీతో తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు ఆర్‌సిబి అభిమానులు సాయంత్రం నుండే స్టేడియంలో గుమిగూడడంతో జనం భారీగా తరలివచ్చారు. స్టేడియం లోపల మరియు చుట్టుపక్కల రోడ్లు స్తంభించిపోయాయి మరియు సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో వాహనాల సజావుగా కదలికను నిర్ధారించడంలో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బంది పడ్డారు, ఎందుకంటే వేదిక వద్ద భారీ సంఖ్యలో జనం గుమిగూడారు.

## బెంగళూరు ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

న్యూ ఢిల్లీ, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బెంగళూరు ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేలు ప్రకటించారు. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఐపీఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించి 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కప్ సాధించిన విషయం తెలిసిందే. దీంతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అభిమానులు మృతిచెందగా 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.

# మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదు



హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తోందని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన కమిషన్ ఈ ప్రాజెక్టు కోసం 90 శాతం పంప్ హౌస్ లు కట్టిన మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కేవలం కుట్రపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని ఆయనకు నోటీసులు ఇచ్చారని నీళ్లు తీసుకురావడం ఆయన చేసిన తప్పా? తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం తప్పా అని నిలదీశారు. బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన కవిత కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలేనా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వేసిన కమిషన్ కాళేశ్వరం కమిషన్ కాదని అది కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. కేసీఆర్ కాబట్టి కాళేశ్వరం లాంటి మల్టీలెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆలోచన చేశారని అదే కాంగ్రెస్ ఇటువంటి ప్రాజెక్టును ఏనాడైనా ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో తెలంగాణకు కేవలం 16 టీఎంసీలు మాత్రమే వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తే దాన్ని కేసీఆర్ మార్చి 141 టీఎంసీలకు పెంచారని చెప్పారు. కాళేశ్వరంతో కేసీఆర్ కు పేరు వస్తుందని ఆయన్ను బద్నాం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. నీళ్లిచ్చిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే ఇది నిజంగా సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులారా కబర్దార్ అని హెచ్చరించారు. గోదావరి నుంచి 200 టీఎంసీల నీళ్లను బనకచర్ల ప్రాజెక్టుకు ఎత్తుకుపోతానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కాలర్ ఎగరేసి చెబుతుంటే దీన్ని అడ్డుకునేలా లేఖ రాయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు ధైర్యం రావడం లేదని ప్రశ్నించారు. అఫెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ఎందుకు అడగడం లేదన్నారు. బనకచర్లను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం వద్దే లింకేజ్ పాయింట్ ఉండాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీజేపీ మౌనంగా ఉందన్నారు. చంద్రబాబుపై ఆధారపడే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని అందువల్లే చంద్రబాబు తెలంగాణ జల దోపిడి చేస్తున్నా కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు. బీజేపీలో ఈటల రాజేందర్ అన్న ఒక్కరే తెలంగాణ బిడ్డ ఉన్నారు. ఆయన సైతం మాట్లాడం లేదన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నారన్న అపవాదు ఈటల అన్న తెచ్చుకోవద్దన్నారు. గోదావరి, పెన్నా లింకేజ్ పాయింట్ తుపాకుల గూడెం వద్దనుంచే ఉండేలా ఈటల రాజేందర్ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు నీళ్ల విషయంలో జరుగుతున్న అన్యాయం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ చర్యలు తీసుకోకపోతే తెలంగాణ జాగృతి తరఫున కార్యాచరణ తీసుకుంటామన్నారు.

**ఉర్దూలో స్పీచ్:**

ఈ సందర్భంగా కవిత తన స్పీచ్ ను కాసేపు ఉర్దులో కొనసాగించడం ఆసక్తిగా మారింది. ఎల్కతుర్తి సభలో ఉర్దులో కేసీఆర్ మాట్లాడకపోవడాన్ని, బీజేపీపై విమర్శలు చేయకపోవడాన్ని కవిత తన లేఖలో కీలకంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. మీటింగ్ లో కవిత ఉర్దులో మాట్లాడటంతో పాటు బీజేపీపై విమర్శలు గుప్పించారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు 8 రూపాయలు నిధులు తేలేకపోయారని ఆమె విమర్శలు సంధించారు.

# అంగన్వాడి కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ

మొదటి పేజీ తరువాయి




లక్ష్యంతో మనమంతా పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీల్లో చిన్నారులకు అందిస్తున్న ఆహారపదార్థాలను మరింత రుచికరంగా మారుస్తామని వారంలో ఒకటి రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూ మార్చబోతున్నట్లు చెప్పారు. బుధవారం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేధోమథన సదస్సులో మాట్లాడిన సీతక్క. అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు నేల మీద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను తొలగించేందుకు అంగన్వాడి కేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామన్నారు. అంగన్వాడి టీచర్లు ప్రస్తుతం వినియోగిస్తున్న మొబైల్ స్థానంలో అధునాతన మొబైల్స్ ను త్వరలో అందజేస్తామన్నారు.

**బడి గంట తరహాలో బెల్స్:**

అంగన్ వాడీ కేంద్రాల్లోనూ బడి గంట తరహాలో బెల్సును తీసుకురావాలనే ఆలోచనతో ఉన్నామని ఇలా గంటను మోగించడం ద్వారా చిన్నారుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెరుగుతాయని టీచర్లు, హెల్పర్లు సకాలంలో వచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. మీ అనుభవాలు, ఆలోచనలు, ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను తెలుసుకునేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామని మీరు వ్యక్తపరిచిన అభిప్రాయాలను క్రోడీకరించి, నిపుణులు మేధావులతో చర్చించి అంగన్వాడీల సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చాక అంగన్వాడీ సమ్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పని ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కారణంగా నియామకాల ప్రక్రియ కాస్త ఆలస్యమైందని త్వరలో ఆ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. అంగన్వాడి కేంద్రాలను అక్షర జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపుకు, మేధో వికాసానికి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్లే స్కూల్ లకు దీటుగా అంగన్వాడీలను సిద్ధం చేసి తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని అన్నారు. చిన్నారుల చదువు, సౌకర్యం, ఆటవిడుపు కోసం 57 రకాల వస్తువులను అంగన్వాడీలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలకు నమ్మకం కలిగించేలా సిబ్బంది పని చేయాలని సూచించారు.

అంగన్వాడీలు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సెల్ఫీ విత్ అంగన్వాడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అంగన్వాడీల్లో అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే సప్లయర్స్ ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని హెచ్చరించారు. కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున వయోవృద్ధులకు, ట్రాన్స్ జెండర్ ల ఆత్మగౌరవాన్నీ పెంపొందించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాలను ఒకే మోడల్ లో నిర్మించాలని సూచించారు.

# ఫార్మసీ ఆఫీసర్లు మందులను పోర్టల్‌లో ఎంట్రీ చేయాలి

**డాక్టర్ బి రవి రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**





మహబూబాబాద్ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్లకు "ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం" పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫార్మసీ ఆఫీసర్లు అందరూ ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించిన, తాత్కాలిక పద్ధతులైన అంతరా ఇంజక్షన్స్, ఓరల్ పిల్స్, ఐ యు సి డి, జిల్లాకు వచ్చిన మందులు, అన్నీ కూడా పోర్టల్ లో, అప్లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో మందులన్నీ మూడు నెలల స్టాక్ ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, లో కియా, ఫార్మసీ ఆఫీసర్ రామారావు, డిపిఓ నీలోహన, డిడిఎం సౌమిత్, సూపర్వైజర్ రవి, రాజ్యలక్ష్మి విసిసిఎం, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వరదల సన్నద్ధతపై నేడు అధికారులతో సమావేశం

**సమయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశాలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): వరదల సన్నద్ధతపై 5వ తేది గురువారం సాయంత్రం 3 గంటలకు ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించనున్న సన్నద్ధత సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వర్షాకాలంలో రానున్న వరదలపై ముందస్తు రక్షణ చర్యలు తీసుకునే ఉద్దేశంతో 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని లైన్ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. వరదల పట్ల సకాలంలో స్పందించే విధంగా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కోసం ఈ సమావేశం నిర్వహించబడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్





ములుగు, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు మండలంలోని %ణా=% ఫంక్షన్ హాల్ లో వెంకటాపురం మండల వాస్తవ్యులు మామిడిపెల్లి నీలమ్మ - ఐలయ్యల కుమారుడు రమేష్-అనూష వివాహ మహోత్సవ వేడుకకు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరాం నాయక్, ఎండి తస్లీమా మమ్మద్, బైకని సాగర్, ఎండి నాజర్ ఖాన్, సాగర్, నునావత్ రాజశేఖర్, పి ఆర్ ఓ అన్న తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని కలిసిన ఓరుగల్లు నేతలు



హనుమకొండ, జూన్ 04 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు భరత్ కుమార్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని హరీష్ రావు ఇంటి వద్ద బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే ఇచ్చి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొందించాలి**

**టీబీ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు జిల్లా కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, లతో కలిసి సీజనల్ వ్యాధులు, టీబి నివారణ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని, అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో టిబి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కాలేజీలు ప్రకటించిందని, జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని హాస్పిటల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో నెరవేరనున్న పేదోడి సొంతింటి కల

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ఆత్మకూరు, జూన్ 04 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం, పెంచికలపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని, ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామపంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఏ ఎన్ ఎంలు, ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు.

# ప్రభుత్వం విద్య సంస్థలల్లో సమస్యలు పరిష్కరించాలి

**పిడిఎస్యు ఆధ్వర్యంలో డిమాండ్**

**డిఈఒ జ్ఞానేశ్వర్ కి పిడిఎస్యు విద్యార్థులు వినతిపత్రం అందచేత**



వరంగల్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఈఒ జ్ఞానేశ్వర్ కి ప్రభుత్వ విద్యా సంస్థలల్లో సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విద్య సంస్థల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని,విద్యార్థులు లేరని సాకుతో 2000 ప్రభుత్వ పాఠశాలలో మూసివేయాలని ప్రభుత్వం పునుకుంటుందని ఇలాంటి ఆలోచన లను మానుకోవాలని, అలాగే కార్పొరేటర్ ప్రైవేట్ పాఠశాలలో యజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలు నెలకొల్పుతున్నారు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు వీరిమీద చర్యలు తీసుకోవాలని కోరుతూ,విద్య హక్కు చట్టం అమలు చేయాలని, ప్రతి పాఠశాలలో చట్ట ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ఇచ్చేలాగా కార్పొరేట్ ప్రైవేటు ప్రతి విద్యా సంస్థల్లో చర్యలు తీసుకోవాలని,కార్పొరేట్ ప్రవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాది ఫీజు నియంత్రణ పై చర్యలు తీసుకోవాలి అని డిఈఒని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రకాష్ రాజేష్ అనిల్ అనిల్ పాల్గొనడం జరిగింది.

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలి**

**కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు అధిక ధరలకు, కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సమస్త విత్తన ఎరువుల, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ కూడా ప్రభుత్వ ఆదేశానుసారము వ్యవసాయ శాఖ సూచనలు మేరకు విత్తన కొనుగోలు చేసిన ప్రతి రైతుకి బిల్ ఇవ్వవలసిందిగా అట్టి బిల్లు మీద లాట్ నెంబర్, ఎక్స్పైరీ డేట్ రైతు యొక్క పూర్తి వివరాలు రాయాలని దాని మీద తప్పకుండా విత్తన షాపు యజమాని, రైతు సంతకము తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఇట్టి బిల్లును పంట కాలువ అయ్యే వరకు కూడా భద్రపరుచుకోవాలని ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా వరి పంటకు సంబంధించి కేఎన్ఎం 1638, ఎంటుయు 1224 రకాలు అవుట్ టన్ను సరిగా రావడం లేదని, నూక శాతం ఎక్కువగా వస్తున్న వలన అట్టి రకాలను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసే విధంగా చూడవలసిందిగా కోరనైనది. పోలీస్, వ్యవసాయ శాఖలతో టాస్కోఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఫోర్స్ బృందాలు ములుగు జిల్లాలోని ప్రతి విత్తన షాపులని విధిగా తనిఖీ చేయాలని ఆకస్మిక దాడులు నిర్వహించాలని ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వారి దృష్టికి వచ్చినచో కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గాని చట్ట ఉల్లంఘన చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, %చీ%.రవీందర్ డిఎస్పీ, సహయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, ఏటూరు నాగారం, టాస్కోఫోర్స్ సిఐ రమేష్, సమస్త మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ సీడ్, పెస్టిసైడ్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న చేప ప్రసాదం పంపిణీ

**చేప ప్రసాదం పంపిణీ కి అన్ని ఏర్పాట్లు**

**అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): మృగశిర కార్తి సందర్భంగా ఈనెల 8వ తేదీన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉబ్బస రోగులకు బత్తిన కుటుంబం చేపట్టనున్న చేప ప్రసాదం పంపిణీ కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఇతర అధికారులతో కలిసి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేప ప్రసాదం పంపిణీ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఉబ్బస రోగుల కోసం 1.5 లక్షల చేప పిల్లలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు చేప ప్రసాదం పంపిణీ లో భారీకెడ్లు ,క్యూ లైన్ లో ఇబ్బందులు,భద్రత ఏర్పాట్ల గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల ముందు నుండే రోగులు ఎగ్జిబిషన్ మైదానానికి వచ్చే అవకాశం ఉందని, అందరికి త్రాగునీరు, వైద్య సౌకర్యం, ఏర్పాటు చేయాలన్నారు.



# బడిబాట ప్రత్యేక కార్యాచరణతో విజయవంతం చేయాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణినిల ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం జూన్ 6వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో షెడ్యూల్ను అనుసరించి రోజువారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో బడిబాట కార్యక్రమం విజయవంతం మరియు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు మండల విద్యాశాఖ అధికారులు మరియు విద్యాశాఖ సిబ్బందికి క్రింది సూచనలు చేయడం జరిగింది. జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో మరియు గ్రామస్థాయిలో అనుబంధ శాఖలలో ఉన్న అధికారులు మరియు సిబ్బందితో ఒక సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి పాఠశాలకు సంబంధించిన విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ (%ఎజు=%) ను సంబంధిత శాఖల సహకారంతో అప్డేట్ చేసుకోవాలి. ముఖ్యంగా క్యాచ్ మెంట్ ఏరియా తమ హేబిటేషన్లో ఉన్నటువంటి తమ పాఠశాలకు వచ్చే బడిఈడు పిల్లల వివరాలను సేకరించాలి. డ్రాప్ అవుట్స్, %నాజ% ఉన్నట్లయితే వారి వివరాలను కూడా సేకరించుకోవాలి. ఉల్లాస్ కార్యక్రమం అమలు మరియు టాస్ లో భాగంగా బడిబాట నిర్వహణలో ఇంటింటి సర్వే చేస్తున్నప్పుడు 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యుల వివరాలను కూడా సేకరించాలి.

జిల్లా, మండల మరియు గ్రామస్థాయిలలో ఉల్లాస్ కమిటీలు ఏర్పాటు చేయబడినవి. భవిష్యత్తులో నిరక్షరాస్యులు అయినటువంటి వయోజనులను అక్షరాస్యులుగా మార్చటలో ఈ కమిటీలు తమ పాత్ర నిర్వహించడం జరుగుతుంది.

బడిబాట నిర్వహించడానికి కావలసిన ఫ్లెక్స్ లు, కరపత్రములు, వాల్ పోస్టర్స్ , పోర్టబుల్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలి. అలా ప్రతి పాఠశాల యొక్క టార్గెట్ గ్రూపును ఐడెంటిఫై చేసుకొని, వారి గృహాలను, తల్లిదండ్రులను సందర్శించడానికి రోజువారి కార్యాచరణను తయారు చేసుకోవాలి. బడిబాటలో ఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రధానోపాధ్యాయులు తమ ఉపాధ్యాయులందరితో కోఆర్డినేట్ చేసుకొని ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలి.

ముఖ్యంగా పూర్వపు విద్యార్థులు, ఎన్జీవోలు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల యొక్క సహకారం కూడా తీసుకోవాలి. ఆరోజున ఎంతమంది తల్లిదండ్రులను కలవాలో ముందుగా అనుకొని వారి అడ్రస్ లు ఫోన్ నెంబర్లు కూడా తెలుసుకుని వీలైతే ఫోన్ ద్వారా వారికి ముందస్తు సమాచారం అందించి అందరూ కలిసి వెళ్లాలి.

ముఖ్యంగా బడిబాట నిర్వహించడానికి కంటే ముందుగానే మన ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పతనాన్ని, పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను కరపత్రంలో ప్రింట్ చేయించుకుని వాటిని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించాలి.

**పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న వసతులు.. సౌకర్యాలు**

- సువిశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం.
- ఆహ్లాదకరమైన వాతావరణం.
- ఉన్నత విద్యార్హతలు, అనుభవం మరియు అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన.
- ప్రతిరోజు రుచికరమైన పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం.
- వారానికి మూడుసార్లు రాగి జావా పంపిణీ
- వారానికి మూడుసార్లు కోడిగుడ్లు
- బాల బాలికలకు వేరువేరుగా టాయిలెట్ సౌకర్యం
- అత్యాధునికమైన సాంకేతికతతో కూడిన IFP లచే విద్యాబోధన.
- ప్రతి తరగతికి డిజిటల్ విద్యా బోధన.
- ప్రొజెక్టర్లు, కేయాన్లు, కంప్యూటర్లు, క్రోమ్ బుక్స్, ట్యాబ్ లతో విద్యా బోధన.
- CSR సహకారంతో ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు.
- ప్రత్యేకంగా రూపొందించిన సైన్స్ కిట్, మాథ్స్ కిట్ లతో విద్యాబోధన.
- ఆధునికమైన సైన్స్ లాబ్.
- గ్రంథాలయం ఏర్పాటు.
- ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, వర్క్ బుక్కుల పంపిణీ.
- ఉచితంగా స్కూల్ యూనిఫామ్ పంపిణీ.
- విద్యార్థుల సౌకర్యం మరియు సంరక్షణ కొరకే వివిధ రకాల క్లబ్బుల ఏర్పాటు.
- విద్యాపరంగా SCERT వారిచే రూపొందించిన FLN, LIP వంటి ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ..
- విద్యార్థులు అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారి అభిరుచులకు తగిన విధంగా వివిధ అంశాలలో ప్రత్యేక శిక్షణ ..
- కెరీర్ గైడెన్స్ .
- ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం
- బాలసభలు నిర్వహించడం ..

పైన పేర్కొన్న ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ ఈ విద్యాసంస్థల విద్యార్థుల నమోదు పెంచేలా కృషి చేయాలని బడిబాటలో గ్రామంలోని యువకులు విద్యాభిమానులు స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు విద్యాభిమానులను కలుపుకొని పాఠశాలను బలోపేతం చేయాలని వారు కోరారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు బడిబాటలో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యను పాఠశాల వారీగా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తెలియజేయాలని వారు అన్నారు.

# పిఎంఎస్ఎస్వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బలోపేతానికి కృషి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కేఎంసీలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఆలస్యంగా విధులకు విధులకు హాజరైే ఇద్దరు డాక్టర్లు, హెడ్ నర్స్ నుండి సంజాయిషీ కోరాలని పర్యవేక్షకులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు.

అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శానిటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, వాటర్, ఎక్విప్మెంట్, తదితర సమస్యలను అధిగమించుటకు, వివిధ విభాగాల ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులతో నియమించిన బృందం, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు సదుపాయాల కల్పనతో పాటు ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన అవసరాలపై క్షేత్రస్థాయిలో కూలంకషంగా పరిశీలించి జూన్ 6వ తేదీ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఫార్మసీలో ఈ ఔషధీ ప్రకారం మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో హిటింగ్ వెంటిలేషన్ ఏర్ కండిషన్ సిస్టం మరమ్మత్తులతోపాటు ఆపరేషన్ థియేటర్లలో ఏయిర్ కండిషన్లు ఏర్పాటు చేయాలని, 5 అంతస్తులు గల ఆపరేషన్ థియేటర్ జూన్ 10వ తేదీ లోగా రోగులకు సేవలు అందించుటకు అందుబాటులోకి రావాలని ఆదేశించారు. దయాలసిస్ కేంద్రంలో అదనంగా పెంచిన ఏడు పడకలు, బ్లడ్ ప్యూరిఫైయింగ్ థియేటర్, రోగులు వారి అటెండెన్స్ ల కొరకు షెడ్, ఇందిరా మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి టీజీ ఈడబ్ల్యూఐడిసి, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఈ ఈ లు ప్రసాద్ రవీందర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు మత్తడి పనులను పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





హనుమకొండ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ముగిద్దాం"

### జిల్లాలో వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు



జనగామ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 థీమ్: "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ముగిద్దాం". ఈ ఏడాది గ్లోబల్ వేడుకలకు కొరియా దేశం ఆతిథ్యం ఇస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జనగాం జిల్లా స్కూల్ విద్యార్థుల (8వ తరగతి నుండి 10వ తరగతి వరకు) కోసం జూన్ 4వ తేదీన వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించగా 18 మంది వ్యాసరచన,14 మంది చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు. జూన్ ఒకటిన తమ పేర్లను నమోదు చేసుకునేందుకు గూగుల్ ఫారాన్ని పూరించిన బాల బాలికల కు మాత్రమే అవకాశం కల్పించబడింది.



IDOCలో నిర్వహించిన ఈ పోటీలను DEO jangaon గారు సందర్శించి బాల బాలికల ను అభినందించారు. జిల్లా స్థాయిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి బహుమతులు అందించనుంది. అవి మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ చే ప్రదానం చేయబడతాయి.

విజేతలు:

వ్యాసరచన: మన్షో శ్రీ కార్మెల్ కాన్వెంట్ స్కూల్ పాలకుర్తి., అక్షయ, KGBV, బచ్చన్నపేట్, ఎం.సంయుక్త, ZPSS, ధర్మ కంచ. jangaon and కె.నందిని, KGBV, ఘన్పూం stn

చిత్రలేఖనం:

1st టి.సహస్ర సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, పాలకుర్తి.

2nd CH. శివ జాగృతి కార్మెల్ కాన్వెంట్

3rd కె. Ganesh TGMS, లింగలఘన్పూర్

Consolation:జి.శ్రీ విద్య కేజీబీవీ, ఘన్పూర్ స్టేషన్

గౌసియా,జాతీయ హరితదళం జిల్లా ఇంచార్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలలు బాలబాలికల, టీచర్స్ పాల్గొన్నారు.

# రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

### అధికారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



ఆత్మకూరు, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం సమీపంలో సర్వేనెంబర్ 997 లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు గురించి అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు వల్ల ఆత్మకూరు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందుకు గ్రామ ప్రజలు రైతులు సహకరించాలని అన్నారు.

# కేజీబీవీలలో బాలికల నమోదును పెంచాలి



జనగామ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యను బలోపేతం చేయుటలో భాగంగా నమోదు సంఖ్యను పెంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి 12 మంది కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలికల విద్యను బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు అందుకొరకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు భద్రతతో కూడిన విద్య లభిస్తున్నందున బాలికలను అత్యధికంగా నమోదు చేయవలసిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందన్నారు. ప్రణాళికా పరంగా ముందుకు పోవాలని లక్ష్యాలను నిర్దేశించుకోవాలని బడిబాటను ఎంచుకొని గ్రామసభల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇంటర్ ఫలితాలను అడిగి తెలుసుకుంటూ పదవ తరగతి పాసైన విద్యార్థినులు కేజీబీవీ లోనే ఇంటర్ లోని వివిధ కోర్సులలో చేరే విధంగా ప్రోత్సహించాలన్నారు. నిర్ణీత నమోదుకు తక్కువ కాకుండా విద్యార్థుల సంఖ్య పెంచుటకు బోధన సిబ్బంది కృషి చేయాలన్నారు కేజీబీవీల ద్వారా అందించే నాణ్యమైన ప్రమాణాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియ చెప్పాలని కేజీబీవీ కల్పించే సౌకర్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కేజీబీవీ పాటించే నాణ్యత ప్రమాణాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య గర్ల్స్ చైల్డ్ అభివృద్ధి అధికారి గౌసియా బేగం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేదాభ్యాసకులకోసం వేద పాఠశాల నిర్మాణం

## భద్రకాళి సమీపంలో రూ. 1.3 కోట్ల వ్యయంతో నిర్మాణం

## భవన నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి కొండా



హనుమకొండ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): వేదాభ్యాసకులకు ఉపయోగపడేలా వేద పాఠశాలను రూ. 1.3 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం భద్రకాళి దేవస్థానం సమీపంలో రూ. 1.3 కోట్ల వ్యయంతో శ్రీ భద్రకాళి సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయ భవన నిర్మాణ పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ల తో కలిసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభిచారు. అదేవిధంగా భద్రకాళి ఆలయం ముందు రాజగోపుర నిర్మాణ పనుల శిలాఫలకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఇతర వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వేద పాఠశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు. వేదం అనేది లేకపోతే దేవాలయాల్లో పూజలు అనేటివి జరగవననే విషయం మనకు తెలుసునని, అందుకు వేదాలను పెంచి పోషించాల్సిన బాధ్యత దేవాదాయ శాఖకు ఉందని అన్నారు. ఆలయాలకు వేద పండితులను అందించేందుకు వేద పాఠశాల ఉపయోగపడుతుందని అన్నారు. ఏ ఊరిలో ఏ గుడి ఉందో వెబ్సైట్ ద్వారా తెలుసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా దాతలు గుడులకు దానం చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. దేవాదాయ శాఖకు అందించినప్పుడు అవసరాన్ని బట్టి ఆలయాల అభివృద్ధికి తీసుకోవడం జరుగుతుందన్నారు. కొందరు దాతలకు తమ సొంత ఊరు లోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దాతలుగా ముందుకు వస్తారని, అలాంటి వారికి ఉపయోగపడే విధంగా వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా మూలకు పడి ఉన్న దేవాదాయ శాఖ దస్త్రాలను బయటకు తీస్తున్నట్లు పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఆగిపోయిన అర్చకుల పదోన్నతులను కల్పించినట్లు తెలిపారు. దేవాదాయ శాఖలో సిబ్బంది కొరత ఉందని, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమ శాఖకు ఉందన్నారు. త్వరలోనే సిబ్బంది కొరతను తగ్గిస్తామన్నారు. ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా నిర్వహించామని పేర్కొన్నారు. గతేడాది బోనాల జాతరను కూడా వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఈసారి కూడా బోనాల జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆరో తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సరస్వతి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించారని భక్తుల ద్వారా అభినందనలు అందాయని పేర్కొన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా భూములు తిరిగి ఇవ్వాలని లేకపోతే చట్ట ప్రకారం ముందుకెళ్తామన్నారు. చట్ట ప్రకారం దేవాదాయ భూములను వెనక్కి తీసుకుంటామన్నారు. కోట్లాది



రూపాయల విలువైన దేవాదాయ శాఖ భూములను అక్రమంగా ఆక్రమించడం చట్ట విరుద్ధమన్నారు. వేద పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలం గుర్తించి, నిర్మాణానికి నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పేద పాఠశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. భద్రకాళి మాధ వీధుల నిర్మాణ పనులకు దాదాపు రూ.30 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భద్రకాళి చెరువు కూడా పూడిక మట్టితో నిండి ఉందని, తద్వారా నీటి నిల్వ సామర్థ్యం తక్కువైన సందర్భంలో పూడికతీత అనేది సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. భద్రకాళి చెరువులోని నీటిని ఖాళీ చేయించి పూడిక మట్టిని బయటకు తీయించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు ప్రభుత్వం పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. చెరువు పూడికతీత పనులు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు పడ్డప్పుడు గతంలో ఉన్న నీటి నిల్వ సామర్థ్యం కంటే రెట్టింపు నీటి నిల్వ సామర్థ్యం ఉండబోతుందన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్లోని అన్ని ఆలయాలను ప్రత్యేక దృష్టితో చూస్తామని, ఆర్కియాలజీ పరిధిలో ఉన్న ఆలయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఫోర్ట్, వరంగల్ లో వెతికితే 14 ఆలయాలు బయటకు వచ్చాయని అన్నారు. ఆలయాలు చెక్కుచెదరకుండా ఉన్నాయని, ఆలయాల్లోపల విగ్రహాలు లేవని పేర్కొన్నారు. సమస్య ఎక్కడ వస్తుందంటే ఆర్కియాలజీ వాళ్లను అడిగినప్పుడు ఉన్నదున్నట్లు ఉంచి పూజలు చేసుకోవాలని, ఏ పని చేయడానికి వీలులేదని వారు చెబుతున్నారని అన్నారు. ఆర్కియాలజీ పర్మిషన్కు రాయనున్నట్లు తెలిపారు. ఆలయాలకు సంబంధించి చరిత్ర ఉందని, ఆ చరిత్ర ప్రకారం ఆ దేవుళ్లను ప్రతిష్టించి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఫోర్ట్ వరంగల్ కు చాలామంది సందర్శకులు వస్తుంటారని, ఆలయాల పునరుద్ధరణతో టూరిజం స్పాట్ గా డెవలప్ అవుతుందన్నారు. దీంతో రెవెన్యూ అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని దేవాలయాలను పరిశీలించాలని, సరైన మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సలహాదారు గోవిందు హరి కి సూచించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ లోని దేవాలయాలను మరింత అభివృద్ధి చేసి ఎక్కువమంది భక్తులు సందర్శించుకునే విధంగా మంచి మార్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వరంగల్ నగరం చారిత్రాత్మక నగరం అని, కాకతీయులు ఏలిన ఈ నగరానికి తిరిగి ఆ వన్నెను తీసుకురావడానికి పాలకులుగా తమపై బాధ్యత ఉందన్నారు. వేద పాఠశాల లేక వేదభ్యాసకులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసునని, భవన నిర్మాణం పూర్తయితే ఆ ఇబ్బందులు తీరుతాయన్నారు. వేద పండితులు దేవాదాయ శాఖకు ఎంతో అవసరమని, వేదాభ్యాసకులు వేద పఠనం విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. వేదాభ్యాసకులు రానున్న రోజుల్లో మంచి వేద పండితులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. భద్రకాళి దేవస్థానం అభివృద్ధికి భవిష్యత్తులోనూ కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి , కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, ట్రస్టీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం వరంగల్

మండలం యెనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రామప్ప రిజర్వాయర్‌లోని ఇంటెక్‌వెల్ నీటి శుద్ధి కర్మాగార సందర్శన

వెంకటాపూర్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని రామప్ప రిజర్వాయర్‌లోని ఇంటెక్‌వెల్ పాలంపేటలోని నీటి శుద్ధి కర్మాగారాన్ని బుధవారం జెజెఎం కేంద్ర నోడల్ అధికారి ప్రీతుల్ కుమార్ సందర్శించారు. ప్లాంట్‌లో జరుగుతున్న శుద్ధి ప్రక్రియలు నివాస ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చేయడంపై నోడల్ అధికారి సంతృప్తి వ్యక్తం చేశారు.వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం వెంకటాపూర్ గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన పర్యటించారు. పాలంపేట గ్రామంలో నీటి శుద్ధి కర్మాగారం, రామప్ప ఇంటెక్ వెల్, కమ్యూనిటీ టాయిలెట్లు, ఉద్యానవన తోటలను పరిశీలించారు.వెంకటాపూర్ గ్రామంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలను పరిశీలించారు. వారి వెంట వెంకటాపూర్ ఎంపీడీవో మూడు రాజు ఈజీఎస్ ఏపీవో నారగాని సునీత, పిసి జనగాం సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





# భూ భారతిలో ప్రతి ఒక్క భూ సమస్య పరిష్కరించాలి





జనగామ జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లింగాల ఘన్పూర్ మండలంలోని చీటూర్ గ్రామాన్ని సందర్శించి భూ భారతి సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు. సదస్సులో ప్రతి ఒక్కరూ అందించిన దరఖాస్తును పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. రైతుల సమస్యలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ సహకారంతో దరఖాస్తులను ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేసి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరితో లింగాల ఘన్పూర్, రఘునాథపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూడు నెలల బియ్యము పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు ఈసారి మూడు నెలలకు సంబంధించి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుక్మిణీ దేవి తెలిపారు. జిల్లాలో ఆదివారం బియ్యం పం పిణీ మొదలుకాగా, ఆమె పలు రేషన్ షాపు ల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడుతూ కార్డుదారులకు అవసరమైన 17287 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ను %మీూ% పాయింట్ నుండి చౌకధరల ధూఖనములకు ధఫల వారీగా తరలించుచున్నారని తెలిపారు. ఈనెలలో 30వ తేదీ వరకు బియ్యం పంపిణీ ఉంటుందని, డీలర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లాలోని 443 రేషన్ షాపులలో నేటి వరకు 32,488 మంది కార్డుదారులు బియ్యం తీసుకు న్నారని డీసీఎస్ఓ రుక్మిణీ దేవి తెలిపారు.


# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 04 (తీన్మార్ న్యూస్): భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్ష్మిదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మిదేవిపల్లి తాసిల్దార్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు– అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముున్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగింస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి.

గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

# భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

## దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్





**న్యూఢిల్లీ,జూన్ 4 :** అనూహ్యంగా జి–7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇదుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్–పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు– ప్రపంచం ఎదుర్కొంటు–న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు– జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు– బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు–న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు– ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

# పహల్గామ్ దాడితో కేంద్రం అప్రమత్తం

## అమర్‌నాథ్ యాత్రకు భారీగా భద్రత

**న్యూఢిల్లీ,జూన్ 4 :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మ–రణించిన నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ప్రారంభంకానున్న అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం భావిస్తుంది. అలాంటి తరుణంలో అమర్‌నాథ్ యాత్రికుల భద్రత కోసం ఆపరేషన్ శివను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు. ఈ అమర్‌నాథ్ యాత్ర సమయంలో ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత భద్రతను ఏర్పాటు– చేయనున్నారు. దీంతో ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రత చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాప్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు– చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్‌నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.



# తొక్కిసలాట ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

## ఇదో దురదృష్టకర ఘటన అంటూ బాబు, పవన్ పోస్ట్

**అమరావతి,జూన్ 4 :** బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ–సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. ఈ ఘటన దురదృష్టకరం, హృదయ విదారకమని పేర్కొన్నారు. బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. చాలా బాధకలిగించింది. మృతుల కుటు–ంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను బాధించిందని చంద్రబాబు నాయుడు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన విషాదం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉండడం మరింత బాధకరమని చెప్పారు. వేడుకల్లో ఇంత విషాదం జరగడం చాలా దురదృష్టకరమని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.



# బాలు స్వరం వినని లోగిలి లేదేమో

## తెలుగువారింట నిత్యం ఆయన స్వరాలే

### జయంతి సందర్భంగా నివాళి

**నెల్లూరు,జూన్4 :** గానగంధర్వుడి గళం వినిపించని రోజు...మనం ఆయన పాటలు పాడుకోని ఉదయం ఉండదేమో. నిత్యం సంకీర్తనలా బాలసుబ్రమణ్యం మన జీవితంలో చెరగని ముద్రవేశారు. 1946, జూన్ 4న నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేట గ్రామంలో సాంబమూర్తి, శకుంతలమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఇంజనీర్ కావాలనుకున్నారు. కానీ తండ్రి కోరిక మేరకు గాయకుడయ్యారు. ఎస్పీ బాలు తండ్రి సాంబమూర్తి హరికథా కళాకారుడు. ఆయన భక్తిరస నాటకాలూ ప్రదర్శిస్తూండేవారు. అలా బాలుకి చిన్ననాటి నుంచే సంగీతం మీద ఆసక్తి.. అనురక్తి పెరిగాయి. దీంతో ఆయనకి తండ్రే తొలి గురువు అయ్యారు. ఐదేళ్ల వయసులో భక్త రామదాసుః నాటకంలో తండ్రితో కలిసి బాలు నటించారు. అలా మొదలైన బాలు సీంగీత ప్రయాణం అప్రతిహతంగా సాగింది. కరోనా మహమ్మారి రాకతో బాలు అనంత లోకాలకు వెళ్లారు. బాలు జయంతి సందర్భగా ఆయనను స్మరించుకోవడం ఓ మంచి అవకాశం. వెండితెర తెలుగు పాటపై ఆయనది చెరగని ముద్ర. ఐదు దశాబ్దాలకు పైగా 40 వేల పైచిలుకు పాటలు పాడిన బాలూ మనందరి ఇంటి వెలుగయ్యారు. ఘంటసాల మాస్టార్ తరవాత ఇంతగా ప్రాచుర్యం పొందింది బాలు మాత్రమే. .. ప్రతినిత్య ప్రవాహంగా.. అనేక భాషల్లో...అనేక యాసల్లో.. బాలు గానామృతం మార్మోగుతూనే ఉంది. శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం.. ఎస్.పి.బాలు.. భౌతికంగా దూరమైనా ... అమరంగా.. ఆ పాత మధురంగా... ఆ గాన గంధర్వం.. అలరిస్తూనే ఉంటుంది. ఆయన గాత్రం నిత్య యవ్వనంతో చివరివరకూ తొణికిసలాడుతూనే ఉంది.. అన్ని రకాల పాటలు పాడగలగడం ఆయనకున్న ప్రత్యేకత. 50 వసంతాలుగా వేలాది పాటలను తన స్వరంలో మాధుర్యాన్ని చిలికించి పలికించారు. అదే ఆయనకు తిరుగులేని అవార్డు. బాలసుబ్రహ్మణ్యం గాయకుడి మాత్రమే కాదు.. నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా.. బహుముఖ ప్రజ్ఞాశాలి.. ఆయన భౌతికంగా దూరమైనా.. ఆయన స్వరం ఎప్పటికీ సజీవంగా నిత్యం అలరారుతోంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలుగు సినీ సంగీతంలో ఓ ఆణిముత్యం. ఘంటసాల తరువాత అంత స్థాయిలో పేరొందిన ఏకైక గాయకుడు బాలు. కథా నాయకుల గొంతుకు తగినట్లు– తన గాత్రం వారి స్వరంలో పాడడం ఆయనకున్న టాలెంట్. చాలామంది నటులకు ఆయన వారి హావభావాలకు, నటనా శైలులకు అనుగుణంగా పాటలు పాడి జీవం పోశారు. ఘంటసాల అతి చిన్న వయసులో మరణించడంతో తెలుగు సినిమా పాటలకు లోటు ఏర్పడింది. ఆ ఖాళీని ఎస్పీ బాలు పూడ్చారు. ఆయన తన గళంతో పాత్రలకు ప్రాణం పోశారు. బాలు సినీ జీవితం ఃశంకరాభరణంః సినిమాతో పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు మాస్ గీతాలకే పరిమితమైన బాలు.. ఈ సినిమాలో సాంప్రదాయ సంగీతాన్ని సైతం అద్భుతంగా పాడగలరని నిరూపించుకున్నారు. సంగీత పండితుల ప్రశంసలను పొందారు.

ఆయన పాటలు పాడడమే కాదు... పాటలకు బాణీలు కట్టేవారు. పాత్రలకు డబ్బింగ్ చెప్పారు. కెమేరా ముందుకొచ్చి నటించారు. మంచి కథలకు నిర్మాతయ్యారు. ప్రతిభావంతులైన కొత్తతరం గాయనీ గాయకులను వెలికితీసి, మెరుగుపెట్టి మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తెచ్చారు. అందుకే, భారతీయ సినీ నేపథ్య గాయకుల్లో బాలూది ఓ ప్రత్యేక చరిత్ర.



## నిశ్చితార్థం చేసుకున్న కుల్దీప్ యాదవ్

టీమ్ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. బుధవారం తన చిన్ననాటి మిత్రురాలు వన్షికతో కుల్దీప్ ఎంగేజ్మెంట్ జరిగింది. లఖ్‌నవూలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఈ ఈవెంట్ జరిగింది. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు.కాగా, ఈ వేడుకకు ఆల్‌రౌండర్ రింకూ సింగ్ కూడా హాజరయ్యాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అతడికి క్రికెటర్లు, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాన్పూర్‌కు చెందిన వన్షిక, కుల్దీప్‌కు చిన్నానాటి మిత్రురాలు అని తెలిసింది. ఈమె గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## జితేశ్ శర్మ మైండ్ బ్లోయింగ్ షాట్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్‌పై ఆరు పరుగులతో విజయం సాధించి.. తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్ టాస్ గెలిచి పంజాబ్ బౌలింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 43 పరుగులు చేయగా.. రజత్ పటీదార్ 26, లివింగ్‌స్టోన్ 25, జితేష్ శర్మ 24 పరుగులు చేశారు. జితేష్ శర్మ ఆడిన షాట్స్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచాయి. ఆడిన పది బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్ల సాయంతో 24 రన్స్ చేసి.. కీ రోల్ ప్లే చేశాడు. జేమీసన్ బౌలింగ్‌లో కీపర్ వెనుక షాట్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. చప్పగా సాగుతున్న ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్ స్వరూపాన్ని మార్చేసింది. కైల్ జేమీసన్ 17వ ఓవర్ వేయడానికి వచ్చాడు. ఆ సమయంలో జితేష్ శర్మ స్ట్రైక్‌లో ఉన్నాడు. జేమీసన్ మొదటి బంతిని మంచి లెంగ్త్‌లో బౌలింగ్ చేశాడు. అయితే ఈ బంతిలో జితేష్ శర్మ డిఫరెంట్ షాట్ కొట్టాడు. లగాన్ స్టైల్ వికెట్ కీపర్ తలపై సిక్స్ కొట్టాడు. ఈ షాట్ చూసి కామెంట్రీ బాక్స్‌లో ఉన్న ఏబీ డివిలియర్స్ కూడా షాక్ అయ్యాడు. ఈ సిక్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ తరువాతి బంతిని కూడా జితేష్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. ఇదే ఓవర్‌లో లివింగ్‌స్టోన్ కూడా ఓ సిక్సర్ బాదడంతో మొత్తం 23 పరుగులు వచ్చాయి. అయితే 18వ ఓవర్‌లో వైషాక్ కేవలం 5 పరుగులే ఇవ్వగా.. 19వ ఓవర్‌లో అజ్మతుల్లా 14 రన్స్ ఇచ్చాడు. ఇక చివరి ఓవర్ అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు తీసి.. కేవలం మూడు పరుగులు ఇచ్చాడు. దీంతో కచ్చితంగా 200 పరుగులు దాటుతుందని అనుకున్న పంజాబ్ స్కోరు.. 190 రన్స్ వద్దే ఆగిపోయింది. ఇదే పిచ్‌లో ముంబైపై 200 పైగా లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ ముందు ఈ టార్గెట్ సరిపోతుందా అని ఆర్‌సీబీ ఫ్యాన్స్ కంగారు పడ్డారు. అందుకే తగ్గట్లే పంజాబ్ ఇన్నింగ్స్ కూడా ఆరంభంలోనే దూకుడుగా సాగింది. అయితే వరుస విరామల్లో వికెట్లు కోల్పోవడం.. సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడం.. ఆర్‌సీబీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ ఓటమి వైపు పయనించింది. చివర్లో సుశాంక్ సింగ్ 30 బంతుల్లో 61 పరుగులతో దూకుడుగా ఆడినా ప్రయోజనం లేకపోయింది. చివరికి ఆరు పరుగులతో ఓటమిపాలైంది. ఆర్‌సీబీ విజయంతో 18 ఏళ్లుగా ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ సంబరాలు ఒక్కసారిగా అంబరాన్ని అంటాయి.

# విరాట్ కోహ్లీ భావోద్వేగం



ఐపీఎల్ కప్ కొట్టాలన్న RCB కల ఎట్టకేలకు నెరవేరింది. మ్యాచ్ చివరి ఓవర్ సమయంలోనే భావోద్వేగానికి లోనైన విరాట్ కోహ్లీ కన్నీళ్లు పెట్టుకోవడాన్ని ఎవరూ మరిచిపోరు. ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన తర్వాత, విరాట్ కోహ్లీ తన భావోద్వేగాలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో RCB ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని సాధించగా, అందరి దృష్టి విరాట్ కోహ్లీ మీదే పడింది. ఆ సమయంలో కోహ్లీ కళ్ళలో నీళ్లు వచ్చేశాయి. ఎన్నో ఏళ్ల పోరాటం, కప్ సాధించాలన్న తాపత్రయంతో జెర్సీ నెంబర్ 18 వీరుడు 18వ సీజన్ విజేతగా నిలిచాడు. విరాట్ కోహ్లీ తన జట్టుతో కలిసి ఐపీఎల్ ట్రోఫీని అందుకున్న ఫోటోలను షేర్ చేసుకున్నాడు. "ఈ జట్టు నా కలను సాకారం చేసింది. నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని సీజన్ ఇది. గత రెండున్నర నెలలు మేం చాలా ఆనందంగా గడిపాం. కష్టకాలంలో అభిమానులు ఆర్సీబీ టీం వెంటే ఉన్నారు. ఈ ఐపీఎల్ సీజన్ అన్ని సంవత్సరాల నిరాశ, బాధకు చెక్ పెట్టింది. జట్టు కోసం చేయాల్సిందంతా చేశాం. ప్రతి ఒక్కరూ ఎంతగానో కష్టపడి తమ వంతు ప్రయత్నం చేశారు. IPL ట్రోఫీ విషయానికొస్తే 18 సంవత్సరాలు వేచి ఉన్నాం. ఇంతకాలం తరువాత సాధించిన విజయం గొప్పది, ఎంతో విలువైనదే. ఈ క్షణం కోసం వేచి ఉన్నందుకు అమూల్యమైన ఫలితం వచ్చింది' ఫైనల్ మ్యాచ్‌లోనూ ఆర్సీబీ నుంచి టాప్ స్కోరర్ కోహ్లీనే. కప్పు కోసం ఫైనల్లోనూ బ్యాటింగ్ బారాన్ని మోశాడు కింగ్ కోహ్లీ.టీమిండియా కోసం ఎలాగైతే పరుగుల వరద పారించాడో, ఆర్సీబీ కోసం సైతం కోహ్లీ అదే రేంజ్‌లో చెమటోడ్చాడు. తనను నమ్ముకున్న జట్టు కోసం ఎన్నో ఏళు గా పోరాటం చేశాడు. చివరగా 18వ సీజన్లో ఆర్సీబీకి కప్పు సాధించాడు అనడంలో ఏ సందేహం లేదు. జెర్సీ నెంబర్ 18 కాగా, యాధృచ్ఛికంగా ఐపీల్ 18వ సీజన్లో ఆర్సీబీ తొలి కప్ నెగ్గింది. తేదీ పరంగా చూసినా నెంబర్లు కలిపితే 18 రావడం కోహ్లీకి కలిసొస్తుందన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చివరకు IPL ట్రోఫీని అందుకుంది. తన భర్త విరాట్ కోహ్లీ 18 ఏళ్లపాటు ఈ కప్ కోసం ఎదురుచూశాడు. దాంతో అనుష్క శర్మ సైతం ఆర్సీబీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. RCB పంజాబ్ కింగ్స్‌ను ఓడించి IPL ట్రోఫీని గెలుచుకోగా అనుష్క శర్మ సైతం భావోద్వేగాలకు లోనయ్యారు. భర్త కోహ్లీని హగ్ చేసుకుని నువ్వు సాధించావ్, నీ కల నెరవేరింది అన్నట్లుగా ట్రీట్ చేసింది.ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ సంబరాలను బెంగళూరులో నేడు ఘనంగా నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఆర్సీబీ జట్టు విజయయాత్ర ప్రారంభం కానుంది. అసెంబ్లీ నుంచి నగరంలోని చిన్నస్వామి స్టేడియం వరకు ఆర్సీబీ విక్టరీ పరేడ్ కు ప్లాన్ చేశారు.

## ఆర్‌సీబీ విజయంలో అనుష్క శర్మ పాత్రపై కోహ్లీ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చరిత్ర సృష్టించింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, టైటిల్‌ను గెలుచుకుని అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేసింది. ఈ చారిత్రాత్మక విజయం తర్వాత, ఆర్‌సీబీకి తన జీవితాన్ని అంకితం చేసిన విరాట్ కోహ్లీ భావోద్వేగానికి లోనయ్యాడు. కేవలం తన అంకితభావం, జట్టు కృషిని మాత్రమే కాకుండా, తన భార్య అనుష్క శర్మ ఈ విజయంలో పోషించిన పాత్రను కూడా కోహ్లీ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. "ఇది ఆమెకు చాలా ప్రత్యేకం," అని కోహ్లీ టైటిల్ గెలిచిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ చెప్పాడు. "ఆమె నా కెరీర్‌ను, నా జీవితాన్ని దగ్గరగా చూసింది. నేను ఎంత కష్టపడ్డానో, ఈ కప్పు కోసం ఎంతగా తపించానో ఆమెకు తెలుసు. ఆర్‌సీబీకి కప్ గెలవాలనే నా కల, ఆమె కలగా కూడా మారింది. ప్రతి ఓటమి తర్వాత నేను ఎంత నిరాశ చెందానో, ఎంత బాధపడ్డానో ఆమె కళ్ళారా చూసింది. అటువంటి సమయాల్లో ఆమె నాకు మానసిక మద్దతుగా నిలిచింది. నన్ను ప్రోత్సహించింది. ఈ విజయం ఆమెకు నాకంటే ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందని నేను ఖచ్చితంగా చెప్పగలను." అంటూ విరాట్ కోహ్లీ తన భార్య అనుష్క శర్మ ప్రాముఖ్యతను వెల్లడించాడు.ప్రతి క్రీడాకారుడి కెరీర్‌లో ఎత్తుపల్లాలు ఉంటాయి. ముఖ్యంగా క్రికెట్ వంటి క్రీడలో ఒత్తిడి, నిరాశలు సర్వసాధారణం.



ఇటువంటి సమయాల్లో కుటుంబం, ముఖ్యంగా జీవిత భాగస్వామి ఇచ్చే మానసిక మద్దతు ఎంతో కీలకమైనది.

విరాట్ కోహ్లీ వంటి అగ్రశ్రేణి ఆటగాడికి, అతని కెరీర్‌లో ఎదురైన సవాళ్ళను ఎదుర్కోవడానికి అనుష్క శర్మ అందించిన అండదండలు ఎంతో విలువైనవి. ఆమె అతని పక్కన నిలబడి, అతని కలలకు మద్దతుగా నిలిచింది. కోహ్లీ కెప్టెన్సీని వదులుకున్నప్పుడు, పరుగులు చేయడంలో ఇబ్బందులు పడినప్పుడు కూడా ఆమె అతనికి వెన్నుదన్నుగా నిలిచింది.ఐపీఎల్ మ్యాచ్‌లకు, ముఖ్యంగా ఆర్‌సీబీ మ్యాచ్‌లకు అనుష్క శర్మ తరచుగా హాజరవుతూ ఉంటుంది. భర్త ఆడుతున్నప్పుడు ఆమె పడే టెన్షన్, ఆమె ముఖంలో కనిపించే భావోద్వేగాలు తరచుగా కెమెరాకు చిక్కుతుంటాయి. ఆర్‌సీబీ విజయానికి, కోహ్లీ పట్ల ఆమెకు ఉన్న అంకితభావానికి ఇది నిదర్శనం. ఈ ఐపీఎల్ విజయం కేవలం ఆర్‌సీబీ జట్టుకు మాత్రమే కాదు, కోహ్లీ కుటుంబానికి కూడా ఒక గొప్ప విజయం.విరాట్ కోహ్లీ విజయంలో అనుష్క శర్మ పాత్రను వెల్లడించడం, వారి మధ్య ఉన్న బంధాన్ని, ఆమె అందించిన మానసిక బలాన్ని స్పష్టం చేస్తుంది. క్రీడాకారుల విజయాల వెనుక వారి కుటుంబ సభ్యుల నిస్వార్థ మద్దతు ఎంతో ఉందని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. ఆర్‌సీబీ గెలుపులో విరాట్ కోహ్లీ కృషి ఎంత ఉందో, అతని పక్కన నిలబడిన అనుష్క శర్మ మద్దతు కూడా అంతే ఉందని ఈ ప్రకటన ద్వారా అర్థమవుతుంది.

## చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్‌గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు. ఐపీఎల్ 2016లో ముంబై తరఫున అరంగేట్రం చేసిన కృనాల్ పాండ్యా 2021 వరకు ఆ జట్టులో కొనసాగాడు. ఐపీఎల్ 2022 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారిన అతను గతేడాది వరకు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కృనాల్ పాండ్యాను ఆర్‌సీబీ రూ. 5.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో కృనాల్ పాండ్యా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బ్యాటింగ్‌లో విఫలమైనా.. బౌలింగ్‌లో దుమ్మురేపాడు. 15 మ్యాచ్‌ల్లో 8.24 ఎకానమీతో 17



వికెట్లు తీసాడు.ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీసారు. శ్రేయస్ అయ్యర్(1) వైఫల్యం ఆర్‌సీబీకి కలిసొచ్చింది.

## బౌండరీ లైన్‌లో కళ్లు చెదిరే క్యాచ్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో మరోసారి అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసాలు అభిమానులను కట్టిపడేశాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇంగ్లాండ్ వికెట్ కీపర్-బ్యాటర్ ఫిల్ సాల్ట్, ఈ సీజన్‌లోనే అత్యుత్తమ క్యాచ్‌గా నిలిచిపోయే ఓ అసాధారణమైన క్యాచ్‌ను అందుకుని క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఈ క్యాచ్ చూసిన అభిమానులకు టీమిండియా స్టార్ ఫీల్డర్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ విన్యాసాలు గుర్తుకొచ్చాయి. సహచరుడు సాల్ట్ అద్భుత ప్రతిభకు ఆర్‌సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మైదానంలోనే ఉప్పొంగిపోయి, తనదైన శైలిలో అభినందనలు తెలిపాడు. ఈ కీలక మ్యాచ్‌లో, పంజాబ్ బ్యాటర్ ప్రియాంష్ ఆర్య కొట్టిన బంతి సిక్సర్‌గా వెళ్తుందనుకున్న తరుణంలో, డీప్ మిడ్ వికెట్ బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిల్ సాల్ట్ చిరుతలా పరిగెత్తుకుంటూ వచ్చాడు. బంతి గమనాన్ని అంచనా వేస్తూ, సరైన సమయంలో గాల్లోకి పక్షిలా ఎగిరి, ఒంటిచేత్తో బంతిని అద్భుతంగా అందుకున్నాడు. కింద పడే క్రమంలో బౌండరీ లైన్‌ను తాకకుండా తన శరీరాన్ని నియంత్రించుకున్న తీరు వర్ణనాతీతం. మైదానంలోని ఆటగాళ్లు, అంపైర్లు, వ్యాఖ్యాతలతో పాటు స్టేడియంలోని ప్రేక్షకులు కూడా ఈ క్యాచ్ చూసి ఆశ్చర్యపోయారు. కొద్ది క్షణాల పాటు ఏం జరిగిందో తెలియని నిశ్శబ్దం, ఆపై చప్పట్ల హోరుతో స్టేడియం దద్దరిల్లింది.ఫిల్ సాల్ట్ పట్టిన ఈ క్యాచ్, భారత జట్టు మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ అద్భుత ఫీల్డింగ్ విన్యాసాలను గుర్తుకు తెచ్చింది. సూర్యకుమార్ యాదవ్ తరచుగా ఇలాంటి అసాధ్యమైన క్యాచ్‌లను అందుకుంటూ, తన అథ్లెటిసిజం, చురుకుదనంతో అభిమానులను మంత్రముగ్ధుల్ని చేస్తుంటాడు. సాల్ట్ కూడా అదే రీతిలో అద్భుతమైన ప్రతిభ కనబరచడంతో, సోషల్ మీడియాలో అభిమానులు "సాల్ట్ రూపంలో మరో సూర్యకుమార్" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ క్యాచ్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌కే అత్యుత్తమ క్యాచ్‌గా చాలా మంది అభివర్ణించారు.సహచరుడు ఫిల్ సాల్ట్ అద్భుత ఫీల్డింగ్‌కు విరాట్ కోహ్లీ తీవ్రంగా ఉత్తేజితుడయ్యాడు. బంతి సాల్ట్ చేతిలో పడిన వెంటనే, కోహ్లీ మైదానంలోనే గట్టిగా అరుస్తూ, పిడికిలి బిగించి తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. సాల్ట్ వద్దకు పరుగెత్తుకెళ్లి, అతడిని అభినందించి, భుజం తట్టాడు. కోహ్లీ ముఖంలో ఉత్సాహం, ఆనందం స్పష్టంగా కనిపించాయి. ఒక మంచి ఫీల్డింగ్ ఎప్పుడూ జట్టులో నూతనోత్తేజాన్ని నింపుతుందని, కోహ్లీ రియాక్షన్ దానికి నిదర్శనమని క్రీడా విశ్లేషకులు పేర్కొన్నారు. ఈ అద్భుతమైన క్యాచ్ మ్యాచ్ గమనాన్ని మార్చేయడంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, ఐపీఎల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఓ మధురమైన జ్ఞాపకంగా మారింది. ఫిల్ సాల్ట్ ఫీల్డింగ్ నైపుణ్యం, విరాట్ కోహ్లీ సహజమైన ఉత్సాహం ఈ సీజన్‌కు మరింత వన్నె తెచ్చాయి.



## దేవిక అండ్ దానీ' ఫ్యామిలీ వెబ్ సీరిస్... పవర్‌పుల్ రోల్‌లో రీతూవర్మ

టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెజిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.



## గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమ్రింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమ్రింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

## థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ

### లిప్‌లాక్ సీన్లలో కమల్‌తో ముద్దులాట

చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు- సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.



## 15 ఏళ్లు పూర్తి చేసుకున్న వేదం

### నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్



అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

## సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

### పారితోషికంలో సగం రిటర్న్



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463